www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 29 మార్చి 2025

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

అందరి సహకారంతోనే సారా నిర్మూలన

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎక్సైజ్ అధికారులు

ప్రజాశక్తి - ఆలమూరు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవోదయం 2.0 నాటు సారా నిర్మూలన అందరి సహకారంతోనే సాధ్యమవుతుందని అమలాపురం ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ అమర్ బాబు అన్నారు. ఆలమూరు ఎక్సైజ్ డివిజన్ పరిధిలో మండలంలోని జొన్నాడ, మండపేట మండలంలోని ద్వారపూడిలలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. ఈమేరకు శుక్రవారం వివరాలను విలేకరులకు ఎక్సైజ్ సిఐ ఐడి.నాగేశ్వరరావు, ఎక్సైజ్ ఎస్ఐ పి.రాంబాబులు సబ్ డివిజన్ కార్యాలయంలో తెలిపారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సెక్రటరీలు, విఆర్ఓలు, సచివాలయ సిబ్బంది, ఎక్సైజ్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

సాగునీటి ఎద్దడిని అరికట్టాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు
- విద్యుత్ ఛార్జీల పెంపు, స్మార్ట్ మీటర్లపై పేరూరు సబ్‌స్టేషన్ వద్ద ఆందోళన
- జిల్లాలో విజయవంతంగా ముగిసిన ప్రజా చైతన్య సైకిల్ యాత్ర

ప్రజాశక్తి - అమలాపురం

శివారు ప్రాంత భూముల్లో సాగు నీరందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వ్యవసాయ, ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సాగునీటి ఎద్దడి ప్రాంతాలను గుర్తించి పొలాలకు నీరందివ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కోరారు. సిపిఎం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా 4వ రోజు శుక్రవారం అమలాపురం రూరల్ వన్నె చింతలపూడి, తాండవపల్లి లో సాగునీరందక ఎండిపోతున్న వరి పొలాలను శ్రీనివాసరావు పరిశీలించారు. సిపిఎం ప్రజాచైతన్య యాత్రలో భాగంగా వెలుగులోకొచ్చిన సాగునీటి సమస్యతో అధికార యంత్రాంగం కదిలిలొచ్చింది. సాగునీటి ఎద్దటి ప్రాంతానికి ఇరిగేషన్ ఎస్ఇ గోపీనాథ్ వచ్చారు. సాగునీటి ఎద్దడి నివారణకు వంతువారీ విధానం చేపట్టామని, ప్రతి ఎకరాకు నీరందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు సిపిఎం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ ఛార్జీల భారానికి వ్యతిరేకంగా నిరసన

అనంతరం అల్లవరం మండలం గుడాల, కోడూరుపాడు మీదుగా యాత్ర అమలాపురం రూరల్ పేరూరు చేరుకుంది. విద్యుత్ ఛార్జీల భారం, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా పేరూరు సబ్ స్టేషన్ వద్ద సిపిఎం నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడారు. స్మార్ట్ మీటర్ల ఖర్చును వినియోగదారులే భరించాలన్నారు. రాత్రిపూట వినియోగించుకునే కరెంటుకు అదనపు బిల్లులు వేసే ప్రమాదకర విధానం తెస్తున్నారన్నారు. తక్షణం విద్యుత్ భారాలు తగ్గించాలనీ స్మార్ట్ మీటర్లు ఆపాలన్నారు.విద్యుత్ సంస్కరణలు రద్దు చేయాలన్నారు. ప్రయివేటీకరణ ఆపాలని, విద్యుత్ చట్ట సవరణ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

ఆక్రమణల అడ్డగింత

భూమిని కబ్జా చేస్తున్నారంటూ అమలాపురం వై.జంక్షన్ వద్ద చంద్రబాబు కాలనీ మహిళలు బృందం వద్ద వాపోయారు. కమ్యూనిటీ హాల్, అంగన్‌వాడీ కేంద్రానికి కేటాయించిన భూమిని నకిలీ పత్రాలు సృష్టించి భూస్వాములు కబ్జా చేశారని తెలిపారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, కలెక్టరేట్‌లో వినతిపత్రం ఇచ్చినా న్యాయం జరుగలేదన్నారు. శ్రీనివాసరావు ఆధ్వర్యంలోని సిపిఎం బృందం అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను పరిశీలించింది నిర్మాణాలను ఆపాలని డిమాండ్ చేసింది. ఇదే సమయంలో నిర్మాణాల ప్రదేశంలో ఉన్న ఆక్రమదారుడు డేగల వీరబాబు నిర్మాణం పనులు అడ్డుకుంటారా? అంటూ సిపిఎం బృందం, మహిళలపైన ఎదురుదాడికి యత్నించారు. పేదల భూములు కబ్జా చేస్తే ఊరుకునేది లేదని సిపిఎం నాయకులు హెచ్చరించడంతో అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మరల నిర్మాణాలు మొదలుపెడితే తమ దృష్టికి తేవాలని, అక్రమ నిర్మాణాలకు సంబంధించి పార్టీ పరంగా న్యాయస్థానంలో కూడా పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీవాసులు సిపిఎంకు ధన్యవాదాలు తెలిపారు.

మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలి

అల్లవరం మండలం బోడసకుర్రు పల్లిపాలెంలో బృందం పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ప్రతి ఏటా వరదల సమయంలో ముంపుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు వాపోయారు. పల్లిపాలెంలో వంద కుటుంబాలు పైగా జీవనం సాగిస్తున్నమని తెలిపారు. వరదల సమయంలో వారం రోజులు పైగా ఇళ్ల మధ్యనే నీరు నిలిచి ఉండడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. వరద తగ్గితే బురద, విష సర్పాల మధ్య గడపాల్సి వస్తుందన్నారు. వరద నీరు కాలనీలోకి రాకుండా ఏటిగట్టు వద్ద రిటైనింగ్ వాల్ నిర్మాణం చేస్తే ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. శ్మశాన వాటిక రహదారి కబ్జాకు గురైందని అనేకమార్లు అధికారులకు వినతిపత్రాలు అందించినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఓఎన్‌జిసి రిలయన్స్ వంటి చమురు సంస్థల నుంచి మత్స్యకారులకు సహాయం వచ్చేలా చూడాలన్నారు. అలాగే మత్స్యకార భరోసా వేట విరామ సమయంలో అందజేసే ఆర్థిక సహాయం కూడా వచ్చేలా చూడాలని కోరారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ బోడసకుర్రు, పల్లిపాలెం గ్రామస్తుల సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్ 1న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు హాజరుకావాలన్నారు. అనంతరం అల్లవరం మండలం బోడసకుర్రు టిడ్కో గృహాలను సందర్శించారు. పలువురు లబ్ధిదారులు సమస్యలను ఏకరువు పెట్టారు. అధికారంలోకి వచ్చిన వెంటనే బ్యాంకు రుణాలు రద్దు చేస్తామని చెప్పి చేయలేదన్నారు. బ్యాంకు అధికారులు వాయిదాలు చెల్లించాలని ఒత్తిడి తెస్తున్నారాన్నర. లేకుంటే ఇల్లు వేలం వేస్తామని బెదిరిస్తున్నారన్నారు. తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. సుమారు 600 మంది కుటుంబాలు ఉంటున్నాయన్నారు. డ్రెయినేజీ అవుట్ లెట్ లేకపోవడంతో మురుగునీరు నిలిచిపోయి దుర్వాసన వస్తుందన్నారు. దోమలు బెడద అధికంగా ఉందని తెలిపారు. ఈ కాలనీ వాసులకు శ్మశానం లేదన్నారు. ఎవరైనా మరణిస్తే అమలాపురం వెళ్ళవలసి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దహన సంస్కారాలు కోసం కొంత భూమిని గోదావరి తీరాన ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు. టిడ్కో గృహాల చుట్టూ ప్రహరీ లేకపోవడం వల్ల పశువులు, అపరిచిత వ్యక్తులు, దొంగలు చొరబడుతున్నారన్నారు ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ టిడ్కో గహాలు సంబంధించి సమస్యలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. నాలుగు రోజులు సైకిల్ యాత్రలో గుర్తించిన సమస్యలపై సిపిఎం పోరాటం చేస్తుందని ప్రజలందరూ పోరాటంలో కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ యాత్రలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి .శ్రీనివాసరావుతో పాటు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.బలరాం, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆంధ్ర మాల్యాద్రి, సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు టి.నాగవరలక్ష్మి, ఎన్.బలరాం, జి.దుర్గాప్రసాద్ నాయకులు పీతల రామచంద్రరావు, తాడి శ్రీరామమూర్తి, కె.గోపాల్, జి.సిద్ధార్థ, ఎస్ఎఫ్ఐ నాయకులు కె.ప్రణీత్‌సాయి, చైతన్య, అశోక్ ప్రజాసంఘాల నాయకులు సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బోడసకుర్రులో టిడ్కో గృహాల వద్ద లబ్ధిదారుల సమస్యలు తెలుసుకుంటున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

తాండవపల్లిలో ఇరిగేషన్ శాఖ ఎస్ఇతో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

బోడసకుర్రు పల్లిపాలెంలో మత్స్యకారులతో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

పల్లిపాలెంలో మత్స్యకారుల పడవలను పరిశీలిస్తున్న శ్రీనివాసరావు

పెదగాడవిల్లిలో విద్యుత్ బిల్లులను దహనం చేస్తున్న అంగన్ వాడీ టీచర్లు

పేదలపై విద్యుత్ బిల్లుల భారం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ఇటీవల విద్యుత్ బిల్లులు విపరీతంగా పెంచడంతో పేద,మధ్యతరగతి ప్రజలతో పాటు అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిఐటియు నాయకురాలు పి. బేబి గంగారత్నం ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ బిల్లుల పెంపును నిరసిస్తూ శుక్రవారం బేబి గంగారత్నం ఆధ్వర్యంలో ఆయా అంగన్‌వాడీ సెక్టార్ల పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు, సహాయకులు ప్రజలు విద్యుత్ బిల్లులను దహనం చేశారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు తక్షణం తగ్గించి పేదలపై పడిన అదనపు విద్యుత్ ఛార్జీల భారాన్ని తీసివేయాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో అంగన్ వాడీ టీచర్లు కె.మరియమ్మ, జె.భద్రకాళి, ఎస్.సుబ్బ లక్ష్మి, పి.పరిపూర్ణ తదితరులు ఉన్నారు.

జీవ శాస్త్రం పరీక్షకు 118 మంది గైర్హాజరు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న పదో తరగతి పరీక్షల్లో భాగంగా జీవ శాస్త్రం పరీక్షకు 118 మంది గైర్హాజరు అయినట్లు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం భాషా తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 112 కేంద్రాల్లో రెగ్యులర్, ప్రయవేటు విద్యార్థులు19133 మందికి గాను శుక్రవారం 19015 మంది హాజరయ్యారన్నారు. అలాగే ముమ్మిడివరం మండలంలో రెగ్యులర్, ప్రయివేటు విద్యార్థులు 753 మందికి 751 మంది హాజరు కాగా ఇద్దరు గైర్హాజరైనట్లు సంబంధిత విద్యాశాఖాధికారులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 21 కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించినట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

హైస్కూల్‌కు 40 కుర్చీల బహూకరణ

ప్రజాశక్తి - మామిడికుదురు

ఆదుర్రు హైస్కూల్ కు పూర్వ విద్యార్థిని హేమలత రూ.25వేలు వయ్యము చేసే 40 కుర్చీ లను అందజేశారని ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి శుక్రవారం తెలిపారు. పూర్వ విద్యార్థి దాతను హెచ్ఎం, ఉపాధ్యాయులు,సానికులు అభినందించారు. పాఠశాల అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం మరువరానిదని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇరుకు రెడ్డి పంతులు, ఉపాధ్యాయుల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

రోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

కామనగరువు పంచాయతీ పరిధిలోని విత్తనాల వారి కాలవగట్టు, ఎంఎస్ఎన్ కాలనీ ఏరియాలలో రూ.15లక్షల గ్రామ పంచాయతీ నిధులతో నిర్మిస్తున్న రోడ్డు పనులకు సర్పంచ్, మండల సర్పంచుల సమైక్య అధ్యక్షురాలు నక్కా అరుణకుమారి, చంద్రశేఖర్ శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజులపూడి భాస్కరరావు, ఎంపిటిసి సభ్యురాలు మెండు గంగాభావాని, వార్డు సభ్యులు గుత్తుల నాగేంద్ర, పంచాయతీ కార్యదర్శి సూరపరాజు, జూనియర్ అసిస్టెంట్ ఆదినారాయణ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

భూమి పూజ చేస్తున్న సర్పంచ్

వాడివేడిగా మండల పరిషత్ సమావేశం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఆదివారం ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ బడ్జెట్, సర్వసభ్య సమావేశం వాడి వేడిగా సాగింది. ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ సమావేశంలో గ్రామాల్లోని పలు సమస్యలపై పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులను నిలదీశారు. సమావేశానికి హాజరుకాని వారి వివరాలను కలెక్టర్ అందజేయాలని ఎంపిడిఒ రత్నకుమారిని ఆదేశించారు. ప్రజా సమస్యలను పరిష్కారానికి నిర్వహించే సమావేశానికి అధికారులు రాకపోతే ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో సమస్యలు ఎవరికి చెప్పుకుంటారన్నారు. నేలటూరు, తాతపూడి, గ్రామాల్లో గతంలో చేసిన పనులకు సంబంధించి బిల్లులను నేటికీ చెల్లించకపోవడం కారణంఏమిటని ఆయా గ్రామాల కార్యకర్తలపై ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లులు చెల్లించకుండా ఎవరైనా అడ్డుకుంటున్నారని వారిని ప్రశ్నించారు. మోసపూరిత వాగ్దానాలతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. ప్రభుత్వం అమలు చేసిన ఫ్రీ ఇసుక పక్క దారి పట్టిందని ఉదయం 6 గంటల .నుంచి సాయంకాలం 6 గంటల వరకు నిర్వహించవలసిన ర్యాంపులు ప్రభుత్వ నిబంధనలు పట్టించుకోకుండా తెల్లవార్లు ఇసుక తరలింపు చేస్తున్నారన్నారు. కేదార్లంక ర్యాంపులో మిషన్లు పెట్టి ఇసుక తవ్వకాలు చేస్తున్నారని విమర్శించారు. తొలుత మండల పరిషత్ ఎఒ రాజేంద్రప్రసాద్ 2024-25 సవరణలు 2025-26 అంచనా బడ్జెట్‌పై సమావేశంలో చదివి వివరించారు. అనంతరం ఎంపిడిఒ కె. రత్నకుమారి శాఖల వారీగా సమీక్ష జరిపారు. ఈ సమావేశంలో జడ్‌పిటిసి సభ్యురాలు పుట్టపూడి వీర వెంకట సూర్యనారాయణ, ఎంపిడిఒ కె.రత్నకుమారి, తహశీల్దార్ పి.చిన్నారావు, వివిధ గ్రామాల ఎంపిటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంచనాలబడ్జెట్‌పై చదివివినిపిస్తున్న ఎఒ

అంగన్‌వాడీలకు శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - రావులపాలెం

అంగన్‌వాడీ కార్యకర్తలు తగు జాగ్రత్తలు పాటించి చిన్నారులపై శ్రద్ధ వహించాలని కొత్తపేట సిడిపిఒ ఎ.గజలక్ష్మి అన్నారు. శుక్రవారం మండలపరిధి ఈతకోట జడ్‌పి ఉన్నత పాఠశాల వద్ద సూపర్ వైజర్ల ఆధ్వర్యంలో మండలస్థాయిలో అంగన్‌వాడీ కార్యకర్తల పోషణ్ భీ-పఢాయ్ భీ శిక్షణా తరగతులు నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా సిడిపిఒ ఎ.గజలక్ష్మి, ఎంఇఒలు బి.శ్రీనివాస రాజు, నాగేంద్ర కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కెఎస్‌వి.కృష్ణారెడ్డి హాజరయ్యారు. సిడిపిఒ మాట్లాడుతూ చిన్నారుల విద్య, ఆరోగ్యం విషయంలో అంగనవాడీ కార్యకర్తలు తగు జాగ్రత్తలు పాటిస్తూ వారిపై శ్రద్ధ వహించాలన్నారు. పోషణ్ భీ పఢాయ్ భీ అనేది ప్రభుత్వం మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన ఇసిసిఇ టాస్క్‌ఫోర్స్ సిఫార్సు లను అనుసరించి రూపొందించబడిందన్నారు. 0-6 సంవత్సరాల పిల్లలకు సమగ్రమైన, నాణ్యమైన ప్రారంభ ప్రేరణ,పూర్వ ప్రాథమిక విద్యను ప్రోత్సహించడం, సంరక్షించడం, ఆటపాటల ద్వారా ఈ విద్యను అందించడం, ప్రత్యేక అవసరాల పిల్లలను గుర్తించడం, తల్లిదండ్రులకు ఇవ్వడం, తదితర అంశాలపై ఆమె కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు నాగసత్యవేణి, ఫాతిమాబేగం, హిమశ్రీ, అరుంధతి, మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఈతకోట ఉన్నత పాఠశాలలో శిక్షణా తరగతులు

ద్రాక్షారామ పాలక వర్గ పంచాయతీ సమావేశం

ప్రజాశక్తి - రామచంద్రపురం

గత మూడు సార్లుగా వాయిదా పడుతూ వస్తున్న ద్రాక్షారామ గ్రామ పంచాయతీ పాలకవర్గ సమావేశం డిఎల్‌పిఒ ఆదేశాలతో శుక్రవారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాలక వర్గం అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నట్లు వస్తున్న వార్తలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాలతో ఇఒపిఆర్‌డి సలట్ రాజు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ నెలలో ముగుస్తున్న ఆశీలు పాటలు వచ్చేనెలలో నిర్వహించేందుకు, అదే విధంగా పంచాయితీ షాపింగ్ కాంప్లెక్స్ లకు అద్దెల పునరుద్ధరణ, ఆక్రమిత భూములకు పన్నులు వసూలు, పంచాయితీకి అవసరమైన సరుకుల కొనుగోలుకు టెండర్లు విషయాలపై సభలో చర్చించారు. అజెండాలో అంశా ల గ్రామ కార్యదర్శి పెట్టా సత్య నారాయణ చదివి వినిపించారు. ఒకరు మినహా వార్డు సభ్యులు అంతా సమావేశానికి హాజరయ్యారు.

నగరం ఎఎంసి ఛైర్మన్‌గా పెనుమాల లక్ష్మి

ప్రజాశక్తి -మామిడికుదురు

నగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ(ఎఎంసి) ఛైర్మన్ గా మొగలికుదురుకు చెందిన పెనుమాల లక్ష్మిని నియమించారు దీనికి సంబంధించి ప్రభుత్వం నుంచి శుక్రవారం ఆదేశాలు వచ్చాయి జనసేన కు చెందిన లక్ష్మి గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంఆ తనదైన శైలిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జనసేన ఎంఎల్ఎ విజయానికి కృషిచేసి వీర మహిళగా గుర్తింపు పొందారు గతంలో ప్రజారాజ్యం తరపున అసెంబ్లీ సీటు ఆశిస్తూ దరఖాస్తు చేసుకున్నారు. కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ సి ఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో నగరం వ్యవసాయ మార్కెట్ కమిటీని జనసేనకు కేటాయించారు. పి గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ సిఫార్సు మేరకు ఎఎంసి ఛైర్మ న్‌గా లక్ష్మిని నియమించారు ఈ సందర్భంగా తన నియామకానికి కృషి చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పి.గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ, జనసేన నాయకులు, వీర మహిళలు, కూటమి నాయకులకు ఆమె ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

పెనుమాల లక్ష్మి

రాష్ట్ర డిగ్రీ కళాశాలల అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా వికాస్ రమణ

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఆంధ్రప్రదేశ్ ప్రయివేట్ డిగ్రీ కళాశాల ల మేనేజ్మెంట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా స్థానిక వికాస్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ లయన్ వాసంశెట్టి వెంకట రమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయవాడలో జరిగిన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1145 ప్రయివేట్ డిగ్రీ కళాశాల ల యాజమాన్యాల సర్వసభ్య సమావేశం లో వైస్ ప్రెసిడెంట్ గా వికాస్ రమణను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రయివేట్ డిగ్రీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రమణ మాట్లాడుతూ గత ప్రభుత్వం విధి విధానాలతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రయివేట్ డిగ్రీ కళాశాలల మనుగడ కష్టతరమైందనారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కళాశాలల అకౌంట్‌కు జమచేస్తామని రాష్ట్ర ఐ టి మంత్రి నారా లోకేష్ పాదయాత్ర లో హామీ ఇచ్చారని రమణ గుర్తు చేశారు.ఆ హామీ మేరకు కళాశాల ల అకౌంట్లకు ఫీజు రీయింబర్స్‌మెంట్ జమ అవుతుందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐ టి శాఖ మంత్రి నారా లోకేష్ లకు ప్రయివేట్ డిగ్రీ కళాశాల ల యాజమాన్యాల తరుపున వైస్ ప్రెసిడెంట్ వికాస్ రమణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రయివేట్ డిగ్రీ కళాశాల ల మేనేజ్మెంట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన వికాస్ రమణ ను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్, పట్టణ ప్రముఖులు ,పట్టణ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

వికాస్ రమణ

ఉపాధి కల్పనే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - రామచంద్రపురం

మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం లోని స్త్రీ శక్తి భవనం లోనూ, ఎంఇఒ కార్యాల యంలోనూ ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలను మంత్రి ప్రారంభిం చారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసిందని, మహిళలలో నైపుణ్యాభివృద్ధిని పెంచే దిశగా కృషి చేస్తుందని అన్నారు. నియోజకవర్గంలో బిసి కార్పొరేషన్ ఫైనాన్స్ వెల్ఫేర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 6 ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. శుక్రవారం రెండు కేంద్రాలను ప్రారంభించి ఒక్కో కేంద్రంలో 120 మంది మహిళలకు 3 నెలలపాటు కుట్టు మిషన్ శిక్షణ ఇస్తారని వివరించారు. 75 శాతం హాజరు కలిగిన మహిళలకు శిక్షణ చివరి రోజున కుట్టు మిషన్ ఉచితంగా ఇస్తారని, ప్రభుత్వం నుంచి సర్టిఫికెట్ అందజేస్తారన్నారు. రానున్న రోజుల్లో బ్యూటీ పార్లర్, ఎంబ్రాయిడరీ కోర్సుల కూడా ఉచితంగా నేర్పిస్తామని అన్నారు. నియోజకవర్గంలో భర్తలను కోల్పోయిన 40 ఏళ్ల వితంతువులకు ఎంబ్రాయిడరీ కోర్స్ ఉచితంగా నేర్పిస్తూ సిఎస్‌ఆర్ నిధుల ద్వారా రోజుకు రూ.300 వేతనం ఇస్తారని అన్నారు. ప్రకృతి వ్యవసాయంలో మహిళలకు శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి కల్పించడానికి చర్యలు చేపట్టాలని 10, ఇంటర్ చదువుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఉచిత శిక్షణా కార్యక్ర మాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా మహిళలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ డి.అఖిల, బిసి కార్పొరేషన్ కోఆర్డినేటర్ కె.ఈశ్వర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న మంత్రి వాసంశెట్టి సుభాష్, పాల్గొన్న ఆర్‌డిఒ డి.అఖిల

ఎన్యూమరేటర్లకు శిక్షణ

ప్రజాశక్తి - అయినవిల్లి

స్వయం సహాయక సంఘ సభ్యులకు వచ్చే ఆర్థిక సంవత్సరంలో అవసరమైన జీవనోపాదులు, రుణాలు గురించి ఎంపిక చేసిన ఎన్యూమరేటర్లకు శిక్షణ ఇస్తున్నట్లు వెలుగు సెర్ప్ మండల ఎపిఎం ఎమ్.వెంక టేశ్వరరావు తెలిపారు. స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో గత రెండు రోజుల నుంచి గ్రామ సమాఖ్య సహాయకురాలుకు, ఎన్యూమరేటర్లకు శిక్షణ నిర్వహిం చారు. మండలంలో ఉన్న డ్వాక్రా సంఘాలను ఒక యూనిట్ గా తీసుకొని ప్రతి ఐదు సంఘాలకు చదువుకున్న ఎన్యూమరేటర్ లను గుర్తించామన్నారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఏడవ తేదీ వరకు క్షేత్రస్థాయిలో సంఘ సభ్యుల వద్దకు వెళ్లి మొబైల్ యాప్ ద్వారా కుటుంబ అవసరాలకు కావలసిన రుణ ప్రణాళిక తయారు చేయడం జరుగుతుందన్నారు. సెర్ప్ సిఇఒ, డిఆర్‌డిఎ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు 2025-2026 సంవత్సరానికి రుణప్రణాళిక అంచనా కార్యక్రమాన్ని తయారు చేస్తారని ఎపిఎం తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కె.సత్యాదేవి, కార్యదర్శి పి.సత్యవతి, కోశాధకారి పి.ప్రశాంతి, సిసి వెంకటలక్ష్మి, అకౌంటెంట్ గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

అయినవిల్లిలోశిక్షణ ఇస్తున్న ఎపిఎం ఎమ్.వెంకటేశ్వరరావు

మహిళా సంఘాలకు క్రెడిట్ ప్లాన్‌పై శిక్షణ

ఆలమూరు: స్వయం సహాయక సంఘ సభ్యులకు వచ్చే ఆర్థిక సంవత్సరంలో అవసరమైన జీవనోపాదులు, రుణాలు గురించి ఎంపిక చేసిన ఎన్యూ మరేటర్లకు శిక్షణ ఇస్తున్నట్లు వెలుగు సెర్ప్ మండల ఎపిఎం ఎం.ధనరాజు శుక్రవారం తెలిపారు. స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో గత రెండు రోజుల నుంచి గ్రామ సమాఖ్య సహాయకురాలుకు, ఎన్యూమరేటర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మండలంలో ఉన్న డ్వాక్రా సంఘాలను ఒక యూనిట్ గా తీసుకొని ప్రతి ఐదు సంఘాలకు చదువుకున్న ఎన్యూమరేటర్లను గుర్తించామన్నారు. ఏప్రిల్ 1 నుంచి 7 వరకు క్షేత్రస్థాయిలో సంఘ సభ్యుల వద్దకు వెళ్లి మొబైల్ యాప్ ద్వారా కుటుంబ అవసరాలకు కావలసిన రుణ ప్రణాళిక తయారు చేస్తారన్నారు. సెర్ప్ సిఇఒ, డిఆర్‌డిఎ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు 2025-2026 ఏడాదికి గాను రుణ ప్రణాళిక అంచనా కార్యక్రమాన్ని తయారు చేస్తారని ఎపిఎం తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కొత్తపల్లి ధనలక్ష్మి, కోశాధికారి యర్రంశెట్టి చంద్రకళ, వెలుగు డిఆర్‌పిఏ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఆలమూరులో శిక్షణ ఇస్తున్న ఎపిఎం ఎం.ధనరాజు

కార్టూ'నిజం'



నేరాలు ఘోరాలు

సెంట్రింగ్ కూల్చివేతపై ఫిర్యాదు

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని తాళ్లపొలంలో పిల్లి శేషారత్నం అనే మహిళ తన సొంత భూమిలో ఇల్లు నిర్మించుకొనచుండగా శుక్రవారం శ్లాబ్ కోసం సెంట్రింగ్ నిర్మించారు. గ్రామ సర్పంచ్ అయిన కట్ట గోవిందు ఆ స్థలంలో సరిహద్దు తనకి ఉందంటూ గొడవకు దిగారు. దీంతో శేషారత్నం తన వద్దన్న డాక్యుమెంట్ చూపించింది. అయినప్పటికీ శ్లాబ్ చేయడం కుదరదు అంటూ సెంట్రింగ్ కర్రలు కూల్చివేశారు. తన ఇంటి నిర్మాణాన్ని ఆపికూల్చివేసి, ఇంటి నిర్మాణం ఆపివేయడంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. తన ఇంటి నిర్మాణం అడ్డుకోవడమే కాక, మొత్తం కూల్చివేస్తానని బెదిరించినట్లు ఆ ఫిర్యాదులు ఆమె పేర్కొంది. దీనిపై ద్రాక్షారం ఎస్ఐ లక్ష్మణ్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు

తల్లిదండ్రులు మందలించారని ఆరుగురు విద్యార్థులు పరార్

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రంలోని కండ్రిక పేటకు చెందిన ఆరుగురు మైనర్ విద్యార్థులు పరారైన ఘటనపై శుక్రవారం కేసు నమోదయింది. ఈ మేరకు ఈనెల 24 నుంచి విద్యార్థులు పరారైనట్లు తల్లిదండ్రుల ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ ఎం.అశోక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం మండల కేంద్రంలోని కండ్రిక పేటకు చెందిన కొమరగిరి కరుణ, స్థానిక బొబ్బ జయశ్రీ జడ్పి గర్ల్స్ హైస్కూల్ నందు 8వ తరగతి చదువుతుందన్నారు. అలాగే కొమరగిరి పుష్ప 6వ తరగతి, గంధం సత్యనారాయణ 8వ తరగతి, మద్రి సంతోష్ 7వ తరగతి, కొమరగిరి పండు 6వ తరగతి స్థానిక కొత్తూరు ప్రభుత్వ హైస్కూల్ నందు చదువుతున్నారు. కొమరగిరి మారుతి 7వ తరగతి రామచంద్రపురం పైలవసి స్కూల్‌లో చదువుతున్నాడు. ఈ ఆరుగురు విద్యార్థులు తమ తల్లిదండ్రులు మందలించారని ఇంటి నుండి వెళ్లిపోయారని తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారని ఎస్ఐ అశోక్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అన్నారు. విద్యార్థుల ఆచూకీ తెలిస్తే పోలీసులకు సమాచారం అందజేయాలని ఎస్ఐ కోరారు.

పాము కాటుతో యువతి మృతి

ప్రజాశక్తి -మామిడికుదురు

ఆదుర్రులో కంచి మోహనరావు మంగాదేవిల కుమార్తె కంచి శతి ప్రియ (24) పాము కాటుకు గురై రాజోలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. ఆమె ఉదయం 6 గంటల సమయంలో బట్టలు ఉతుకుతుండగా చేతి మీద పాము కాటు వేసింది. దీంతో ఆమెను స్థానికుల వెంటనే రాజోలు ఏరియా హాస్పిటల్ కి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. నగరం హెడ్ కానిస్టేబుల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - మామిడికుదురు

మామిడికుదురు 216వ జాతీయ రహదారిలో ఎస్‌బిఐ ఎదురుగా శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అదే గ్రామము జంగాల పుంతకు చెందిన ఇంగువ ఏడుకొండలు(50) అక్కడకక్కడే మృతి చెందాడు. పాలకొల్లు నుంచి అప్పనపల్లి వెళ్తున్న బస్సు వెనుక భాగము మృతుని మోటారు సైకిల్ కి తగిలిందని సానికులు చెబుతున్నారు దీనిపై నగరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ సి హెచ్ కె ఎన్.ప్రసాద్ తెలిపారు.

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

విద్యుత్ షాక్ కు గురై యువకుడు మృతి చెందాడు. ఉప్పలగుప్తం పంచాయతీ మధురపేట కు చెందిన అవివాహిత యువకుడు మధుర రాజేష్ (30) శుక్రవారం సాయంత్రం రాజేష్ తండ్రి టిడిపి నాయకుడు మధుర నరసింహమూర్తి సాగు చేస్తున్న సొంత చెరువుల వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై మృతి చెందినట్టు స్థానికులు తెలిపారు. మృతి చెందిన రాజేష్ ఐ టిడిపి సోషల్ మీడియా మండల కన్వీనర్‌గా పని చేస్తున్నారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ కౌన్సిల్ హాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ అధ్యక్షతన నిర్వహించనున్నట్టు మున్సిపల్ కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య చెప్పారు. గతంలో వాయిదా పడిన పలు అంశాలతో పాటు 56 అంశాలతో అజెండాను పొందుపరిచినట్టు తెలిపారు. సమావేశానికి అందరు సభ్యులు ఆయా శాఖల అధికారులు తప్పక హాజరవ్వాలని చైర్‌పర్సన్ అరుణ కోరారు.

మెప్మా బజారును సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

డ్వాక్రా మహిళల ఆర్థికాభివద్ధికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కెవి.పద్మావతి అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ సెంటర్‌లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసిన మెప్మా బజారును ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి డ్వాక్రా మహిళ స్వయం సమృద్ధి సాధించేందుకు ప్రభుత్వం, బ్యాంకులు అనేక రకాలుగా చేయూతనిస్తున్నాయన్నారు. ఈ సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు స్వయంగా తయారు చేసిన వస్త్రాలు, తినుబండారాలు, పచ్చళ్ళు, ఆట వస్తువులు ఈ బజారులో ఏర్పాటు చేశారు.

ఘనంగా నూకాంబిక జాతర

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అంగర ,పడమర ఖండ్రిక, కపిలేశ్వరపురం గ్రామాల్లో నూకాంబిక అమ్మవారి జాతర ను గ్రామ వీధుల గుండా డప్పు వాయిద్యాలు, బ్యాండు మేళాలు, గరగ నృత్యాలతో ఘనంగా నిర్వహించారు. యాత్రికులు నూకాంబిక అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అంగర ఎస్ ఐ డి రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయాల ఇఒలు రాంబాబు రెడ్డి, కృష్ణ చైతన్య, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

404 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలోని రబీ 2024-25 సీజన్ లో జిల్లాలో 404 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని జెసి నిషాంతి తెలిపారు. వాటి ద్వారా ఏప్రిల్ -2025 మొదటి వారము నుంచి జిల్లాలో అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యము సేకరణ చేస్తారని అన్నారు. సాధారణ రకం ధాన్యానికి రూ.2,300 క్వింటాలుకు, గ్రేడ్ ఏ రకం ధాన్యమునకు రూ.2,320 క్వింటాలుకు కొనుగోలు చేస్తారన్నారు. ధాన్యం సేకరణ సమయంలో శాంపిల్స్, వాటి విశ్లేషణా, పాటించాల్సిన ప్రమాణాలు, తేమ శాతం, వ్యర్థాలు శాతం, తదితర అంశాలపై రామచంద్రపురం మండలంలో విఎస్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో నందు సంయుక్త కలెక్టర్ అధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించి, సాంకేతిక పరమైన డేటా ఎంట్రీ, ట్రక్ షీట్, తదితర అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల మేనేజరు, జిల్లా పౌర సరఫరాల శాఖా అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, అసిస్టెంట్ మేనేజర్ జనరల్, అసిస్టెంట్ మేనేజర్ టెక్నికల్స్, రైతు సహాయ కేంద్రాలుని విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ మేట్లకు శిక్షణ

ప్రజాశక్తి - కాట్రేనికోన

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో పనిచేస్తున్న మేట్లకు శిక్షణ కార్యక్రమాన్ని ఎంపిడిఒ వెంకటాచలం అధ్యక్షతన ఎపిఒ రాంబాబు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి చట్టంలో మేట్లు చేయవలసిన పనులు, మస్టర్ నిర్వహణ, పని ప్రదేశంలో కొలతలు పై అవగాహన కల్పించారు. శిక్షణ కార్యక్రమానికి అధిక సంఖ్యలో మేట్లు పాల్గొన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో గందరగోళ పరిస్థితిలు నెలకొన్నాయి. వందలాదిమంది మేట్లను పిలిచినప్పటికీ వారికి కూర్చోవడానికి కూడా సౌకర్యాలు కల్పించలేని స్థితిలో అధికార యంత్రాంగం ఉండటంపై సర్వత్ర విమర్శలు వెలువడుతున్నాయి. వచ్చిన ఉపాధి మేట్లు గుమ్మాల దగ్గర, కిటగిరి దగ్గర నిలవబడి ఉండటం విశేషం. ఒకేసారి అంతమంది మేట్లను పిలవడం అధికారులు తప్పిదముగా తెలుస్తుంది. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు ఆలోచనతో ముందుకు వెళ్లి ఉపాధి మేట్లను ఇబ్బందులకు గురి చేయకుండా రాబోయే కాలంలో చూడాలంటూ ఉపాధి మెట్లు కోరుతున్నారు.

మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి వచ్చే యాత్రికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కషి చేస్తానని కొత్తపేట నియోజకవర్గ ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం ఎంఎల్ఎ పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. నూతనంగా ఏర్పాటు చేసిన 50 రూపాయల క్యూలైన్ వారధిని, అలాగే నూతనంగా ఏర్పాటు చేసిన పేవర్ బ్లాక్ ఉచిత క్యూలైన్ ను ప్రారంభించారు. ఆయనకు ముందుగా ఆలయ డిసి నల్లం సూర్య చక్రధర్ రావు ఆలయం మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శన అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేశారు కార్యక్రమంలో ఆలయ మాజీ ఛైర్మన్ కరుటూరి నరసింహారావు, ముదునూరి వెంకటరాజు, కాయల జగన్నాథం, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

28ఏటీపీ 04 శిలాఫలాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

వెంకన్న కల్యాణోత్స ఏర్పాట్ల పరిశీలన

వచ్చే నెల 7 తేదీ నుంచి వారం రోజులపాటు జరిగే వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాల ఏర్పాట్ల ను కొత్తపేట ఆర్‌డిఒ పి.శ్రీకర్ శుక్రవారం ఆలయ డిసి నల్లం సూర్య చక్రధరావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి దర్శనం కోసం వచ్చే యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఎప్పటికప్పుడు ఏర్పాట్లను చేయాలన్నారు. అనంతరం శనివారం రద్దీ దష్ట్యా క్యూ లైన్లను ఆయన పరిశీలించారు. ఆయన వెంట తహశీల్దార్ టి. రాజేశ్వరరావు , ఆర్ఐ భాను, విఆర్ఒలు తదిరున్నారు.

విప్లవ వీరులకు ఘన నివాళి

ప్రజాశక్తి - రామచంద్రపురం

జాతీయ ఉద్యమ విప్లవ వీరులు భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్‌లా 94 వర్ధంతిని ద్రాక్షారామంలో శుక్రవారం నిర్వహించారు. ద్రాక్షారామ ఐటిఐ కళాశాలలో జరిగిన సభలో భగత్ సింగ్ చిత్రపటానికి శ్రీనివాస ఐ.టి.ఐ కళాశాల ప్రిన్సిపల్ చోడి సత్యనారాయణ, పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్దు, ఐటిఐ కాలేజీ లెక్చరర్ రాజు, పిడిఎస్‌యు నాయకులు కరుపోతు నవీన్ కుమార్పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప లువురు మాట్లాడుతూ భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ల స్ఫూర్తితో విద్యార్థులు, యువత మరో స్వాతంత్ర్య పోరాటానికై ఉద్యమించాలని అన్నారు. కార్యక్రమంలో ద్రాక్షారామ పట్టణ పిడిఎస్‌యు నాయకులు కె.వరప్రసాద్, తారక ముకేష్, దుర్గాప్రసాద్ , ప్రసన్న, ధనుష్, భీమరాజ్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యవర్గానికి పలువురి అభినందనలు

ఎ.పి వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నూతన కార్యవర్గం ఎంపిక

ప్రజాశక్తి-రాజోలు

ఎపి వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాజోలు నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవకంగా ఎన్నుకున్నారు. శుక్రవారం రాజోలు ఆర్యవైశ్య కల్యాణ మండపంలో జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఎపి డబ్ల్యూ జెఎఫ్ రాజోలు నియోజకవర్గ మహాసభ నిర్వహించారు. అనంతరం నూతన కమిటిని ఎన్నుకున్నారు. రాజోలు నియోజకవర్గ అధ్యక్షునిగా పీతల రాజశేఖర్, కార్యదర్శిగా గాలిదేవర స్వామి లను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. అదేవిదంగా కోశాధికారిగా చింతా మధు కుమార్, ఉపాధ్యక్షునిగా బత్తుల మురళీకృష్ణ, ఆరేటి చంటి,సహాయ కార్యదర్శిగా రాపాక ప్రభుశేఖర్, రాష్ట్ర కౌన్సిల్ గా కారుపల్లి శ్రీనువాస్, కార్యవర్గ సభ్యులుగా రఘు, హరి, దుర్గాప్రసాద్ ఎంపికయ్యారు. తమ ఎంపికకు కృషి చేసిన ఫెడరేషన్ రాష్ట్ర నాయుకులు నవీన్, జె.శ్రీనివాస్‌లకు నూతన కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపింది. కార్యక్రమంలో ఫెడరేషన్ సభ్యులు పాల్గొన్నారు.

తూతూ మంత్రంగా సామాజిక తనిఖీ సభ

ప్రజాశక్తి - రామచంద్రపురం

స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో శుక్రవారం 2023-2024 సంవత్సరానికి సంబంధించి ఉపాధి హామీ చట్టంపై సోషల్ ఆడిట్ పబ్లిక్ హియరింగ్ నిర్వహించారు. సమావేశం లో అధికారులు నిబంధనలు పాటించడం లేదని ఎంపిపి అంబటి భవాని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనితో సభాగంట సేపు ఆలస్యం గా మొదలైంది. ఉపాధి హామీ చట్టం ఇన్‌ఛార్జి ఎపిఒగా ఉన్న జెఇ ఈశ్వర రావు, కనీస వివరాలు తెలపక పోవడం మండల పరిషత్ లో జరిగే కార్య క్రమా నికి ఎంపిపికి ప్రాధాన్యత ఇవ్వక పోవడం తో ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకముందు ఇటు వంటి విధానం జరగకుండా చూస్తానని ఈశ్వర్ రావు హామీవ్వడం తో సభ మొదలైంది. ప్రాజెక్ట్ డైరెక్టర్ యస్. మధుసూదన్, ఎంపిడిఒ పద్మలత, సాంకేతిక సహాయకులు, ఎపిఒ, ఉపాధి హామీ చట్టం వేతనదారులు, ఫీల్డ్ అసిస్టెంట్ లు హాజరయ్యారు. సమావేశంలో మొత్తం పని దినాలు రికవరీ వంటి విషయాలు రికవరీ వంటి విషయాలు గోప్యంగా ఉంచడంపై పలువురు విమర్శిస్తున్నారు.

టిడిపి సభ్యత్వ కార్డుల పంపిణీ

ప్రజాశక్తి - కొత్తపేట

టిడిని సభ్యత కార్డులను మండల పార్టీ అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి బూసి భాస్కరరావు గ్రామానికి సంబంధించి బూత్ కన్వీనర్లకు అందించారు. ప్రతి ఒక్కరి సభ్యత్వ కార్డును స్వయంగా వారి వద్దకు వెళ్లి అందించాలని వారు కోరారు. -ార్యక్రమంలో జిల్లా టిడిపి అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి, గ్రామ టిడిపి అధ్యక్షుడు వాసంశెట్టి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు...

అవగాహన కల్పిస్తున్న న్యాయవాదులు

పిఒసిఎస్ఒ చట్టంపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - కొత్తపేట

స్థానిక విశ్వకవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు లీగల్ సెల్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ డాక్టర్ కెపి.రాజు అధ్యక్షతన విద్యార్థులకు పిఒసిఎస్ఒ చట్టంపై అవగాహన కల్పించారు. కొత్తపేట లీగల్ సెల్ సీనియర్ న్యాయవాదులు అల్లు భాస్కరరావు (ప్యానల్ లాయర్) డి.బాల ప్రతాప్, సీనియర్ న్యాయవాది, కోర్టు సిబ్బంది నక్కా కృష్ణ, ఎం.సూర్య విచ్చేసి పిఒసిఎస్ఒ చట్టం గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీనివాసులు, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ సిహెచ్.నాగరాణి, మహిళా అధ్యాపకులు ఎ.దీపిక దేవి, వి.నాగదీపిక, సిహెచ్.నాగ శ్రీలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

7న గుత్తెనదీవిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

ప్రజాశక్తి - ఐ.పోలవరం

వచ్చే నెల 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించడానికి ప్రజ్ఞాసాహితి సంస్థ అధ్యక్షుడు డాక్టర్ పుల్లెపు వెంకటేశ్వరరావు ఏర్పాట్లు చేస్తున్నట్లు శుక్రవారం తెలిపారు. గుత్తెనదీవి సాయిరామ్ విద్యానికేతన్ హైస్కూల్ వద్ద విశ్వవిఖ్యాత వైద్య ఆరోగ్య శాస్త్రవేత్త డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావు జీవితచరిత్ర పై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలను ప్రదర్శిం చారు. అనంతరం బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిఎంపి, ఆర్ఎంపి మండల అసోసియేషన్ అధ్యక్షులు రెల్లు గంగాధరం, స్కూల్ కరస్పాండెంట్ సలాది శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ మాగాపు సీతారత్నం, నాటి ధనరాజు, బొమ్మిడి నాగేంద్ర వర్మ, పి. ప్రశాంతి, సిహెచ్.అకుల, ఎస్.భూలక్ష్మి దేవి, ఎ. ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో ఎల్లాప్రగడ సుబ్బారావు బ్రోచర్ ఆవిష్కరణ

అవగాహన కలిగిస్తున్న సిబ్బంది

సాగులో సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

రైతులు సాగులో డ్రోన్ సాంకేతికతను అందిపుచ్చుకోవడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చునని చెయ్యేరు శ్రీనివాస ఇంజినీరింగ్ కళాశాల డ్రోన్ శిక్షణ సిబ్బంది పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని 9వ వార్డు ప్రాంతమైన సోమీదేవర పాలెంలో నగర పంచాయతీ కౌన్సిలర్ అడబాల సతీష్ కుమార్ సారథ్యం శుక్రవారం సాగు రైతులకు డ్రోన్ వినియోగం పై ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమం జరిగింది .ఈ శిక్షణకు శ్రీనివాస ఇంజినీరింగ్ కళాశాల నుండి వచ్చిన డ్రోన్ సాంకేతిక శిక్షణ సిబ్బంది రైతులకు సాగులో అనుసరించాల్సిన విధానంపై అవగాహన కలిగించారు. సాగులో డ్రోన్ 3డి మ్యాపింగ్ ద్వారా స్ప్రయింగ్ చేయడమే కాకుండా, పంటను ఆశించు క్రిమి, కీటకాలను నివారించేందుకు డ్రోన్ విధానం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. అనంతరం పంట పై డ్రోన్ ద్వారా స్ప్రేయింగ్ చేసే విధానాన్ని చేసి చూపించారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు రైతులు, శ్రీనివాస ఇంజినీరింగ్ కళాశాల సాంకేతిక శిక్షణ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఎపి ట్రాన్స్‌కో ప్రధానమైన 132కెవి రామచంద్రాపురం సబ్‌స్టేషన్‌లో ఎక్విప్మెంట్ మార్పు చేస్తున్నామని రామచంద్రవురం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.రత్నాలరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనివల్ల 29న శనివారం 33కెవి ఫీడర్ 11 కెవి చుట్టుప్రక్కల ఏరియాలలో రామచంద్రపురం మండలం, కె.గంగవరం మండలం, రాయవరం మండలం, కపిలేశ్వర మండలం ,ద్రాక్షారామ లోను మధ్యాహ్నం 1 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్యలో అప్పుడప్పుడూ విద్యుత్ సరఫరాలో అంతరాయం వచ్చే అవకాశం ఉందన్నారు.

మురళీకృష్ణకు నాయకుల పరామర్శ

ప్రజాశక్తి,- ఉప్పలగుప్తం

మాతృవియోగంతో బాధపడుతున్న మునిపల్లికి చెందిన బెల్మోసిస్ ఇన్‌ఫ్రా టెక్ ప్రయివేటు లిమిటెడ్ అధినేత దామిశెట్టి మురళీకృష్ణను శుక్రవారం పలువురు నాయకులు పరామర్శించారు. సత్యవతి చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. పరామర్శించిన వారిలో అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చీకట్ల అబ్బాయి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, మాజీ జడ్‌పిటిసి మాజీ సభ్యుడు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ మీడియా జిల్లా కో-ఆర్డినేటర్ దామిశెట్టి జయ తదితరులు ఉన్నారు.

త్యాగానికి ప్రతీక రంజాన్

ప్రజాశక్తి - అమలాపురం

పవిత్ర రంజాన్ పండుగ త్యాగానికి సహనానికి ప్రతీకగా నిలుస్తుందని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక అబుల్ కలాం ఆజాద్ ముస్లిం సాధికార నందు మైనా రిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు నిర్వహించి అందరికీ రంజాన్ శుభా కాంక్షలు తెలిపారు స్థానిక ఎంఎల్ఎ ఆనందరావు మాట్లాడ రాష్ట్ర ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి ఎంతగానో పాటుపడు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి బి.కృష్ణారావు, డిఆర్ఒ రాజకుమారి, డిఇఒ షేక్ సలీం బాషా, మైనార్టీ సం క్షేమ శాఖ అధికారి సునీల్ కుమార్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న కలెక్టర్ మహేష్ కుమార్ తదితరులు

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

ప్రజాశక్తి - కాట్రేనికోన

డ్వాక్రా సంఘాల్లోని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎంపిడిఒ ఎస్.వెంకటాచలం పేర్కొన్నారు. శుక్రవారం మండల మహిళా సమైక్య కార్యాలయంలో సంఘ సభ్యులకు ఆర్థిక ప్రణాళిక పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విచ్చేసిన వెంకటాచలం మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి-4 సర్వే గురించి సభ్యులకు వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 120 మంది డ్వాక్రా సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కోలాటి సత్యవతి, ఎపిఎం శ్రీనివాసరాజు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

దస్తావేజు పడిపోయినవి

పిఠాపురం మండలం, రాపర్తి గ్రామానికి చెందిన వీరంరెడ్డి పవన్, S/o. వీర వెంకటరమణ అను నాకు పిఠాపురం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో తేది 18-6-2009 రిజిష్టర్ కాబడిన **దాక్యుమెంటు నెం. 1975/2009** ఒరిజినల్ డాక్యుమెంట్‌ను రాపర్తి నా ఇంటి నుండి 22-3-2025న జిరాక్స్ నిమిత్తం పిఠాపురం బయలుదేరి వెళ్తుండగా మార్గం మధ్యలో ఎక్కడో పడిపోయినవి. చుట్టుప్రక్కల ఎంత వెతికినను దొరకలేదు. దొరికినవారు ఈక్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

చిరునామా: **వీరంరెడ్డి పవన్**
S/o. వీర వెంకటరమణ, డో.నెం. 4-108,
రాపర్తి గ్రామం, పిఠాపురం మండలం
కాకినాడ జిల్లా, సెల్: 9666377958

దస్తావేజు పడిపోయినవి

పిఠాపురం మండలం, రాపర్తి గ్రామానికి చెందిన వీరంరెడ్డి మహేష్, S/o. వీర వెంకటరమణ అను నాకు పిఠాపురం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో ది. 2-6-2007న రిజిష్టర్ కాబడిన **దాక్యుమెంటు నెం. 1550/2007** ఒరిజినల్ డాక్యుమెంట్‌ను రాపర్తి నా ఇంటి నుండి 22-3-2025న జిరాక్స్ నిమిత్తం పిఠాపురం బయలుదేరి వెళ్తుండగా మార్గం మధ్యలో ఎక్కడో పడిపోయినవి. చుట్టుప్రక్కల ఎంత వెతికినను దొరకలేదు. దొరికినవారు ఈక్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

చిరునామా: **వీరంరెడ్డి మహేష్**
S/o. వీర వెంకటరమణ, డో.నెం. 4-108,
రాపర్తి గ్రామం, పిఠాపురం మండలం
కాకినాడ జిల్లా, సెల్: 9666377958

పాస్‌పోర్ట్ పడిపోయినది

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అల్లవరం మండలం, మొగళ్ళమూరు గ్రామానికి చెందిన చింతా కార్తీక్, S/o. గణేష్ కు చెందిన **U 8587602** నెంబరు గల పాస్‌పోర్ట్ పడిపోయినది. ది. 15-03-2025 తేదీన ఇంటి వద్ద నుండి అల్లవరం సెంటర్‌కు పాస్‌పోర్ట్‌ను జిరాక్స్ తియించుటకు వెళ్ళుతుండగా మార్గం మధ్యలో పడిపోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

చింతా కార్తీక్
S/o. గణేష్, D.No. 2-219
మొగళ్ళమూరు, అల్లవరం మండలం
సెల్ : 79938 39778

మహారాజశ్రీ రాజమహేంద్రవరం గౌరవనీయులైన ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
ఎ.యస్. నెం. 108/2023

పార్టీలు:
గుడాల మంగతాయారు **-అప్పిలెంటు**
మరియు
దంటు నరసింహ గౌతమ్ వగైరా **-రెస్పాండెంటులు**

2. శీలబోయిన అదిత్, (తండ్రి) కిరణ్ కుమార్, హిందువు, వయస్సు 35 సం॥లు, వ్యాపారము, డోరు నెం. 42-494/1, ప్లాటు నెం. 73, స్ట్రీట్ నెం.7, గాయత్రి నగర్, మౌలాలి, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.

3. వెలిచెట్టి లక్ష్మి, (భర్త) శ్రీ సత్యనారాయణ, హిందువు, వయస్సు 67 సం॥లు, గృహిణి, డోరు నెం. 54-7-13, శీలా నగర్, ఎ.వి.ఎ.రోడ్డు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా.

పై అప్పిలెంటు రాజమహేంద్రవరం 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారు ఓ.యస్. నెం. 450/2015 దావాలో జారీ చేసిన డిక్రీ రద్దుపరచమని దాఖలు చేసిన పై అప్పీలులో మీ హాజరుకు గాను పై కోర్టులో ది. 16-04-2025వ సం॥రం తేదీకు వాయిదా అయి వున్నది. కావున మీరు పై కోర్టు ఎదుట **ది. 16-04-2025వ సం॥రం తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ అభ్యంతరములు తెలియపర్చుకోగలరు. లేని యెడల పై అప్పీలు మీ పరోక్షమున నిర్ధారింపబడును.

యమ్.ఆర్.సత్యసాయి (రాంబాబు)
పిటిషనర్ తరపున అడ్వకేట్
డోరు నెం. 86-11-11/1
వాడ్రేవునగర్, తిలక్‌రోడ్డు, రాజమహేంద్రవరం

In the Court of the Hon'ble Principal District Judge at Rajamahendravaram, E.G.District
M.V.O.P. No. 352/2023

Between:
Kantipam Laxmi Prasanna ***...Petitioner***
(Petitioner being minor rep. by his father and natural guardian Kantipam Nageswara Rao, S/o. Nookaraju, Hindu, Male, aged 39 years, R/o. D.No. C-56, Gannavaram Metta, Yerakabhoopati Agraharam, Nathavaram Mandal, Visakhapatnam District - 533115)
AND
Koruprolu Achyutha Surya Prakash and 2 Others ***...Respondents***

R-1: Koruprolu Achyutha Surya Prakash, S/o. Venkata Rathnam, aged 38 years, Hindu, Male, Owner cum Driver of Tractor bearing reg. No. AP 05 DR 2091 cum Trailer bearing reg. No. AP 05 TD 4109, R/o. D.No. 1-2, Balarampuram Village, Rowthulapudi Mandal, E.G.District - 533 406, Kakinada DMC.

The 1st respondent mentioned above may take notice that the above O.P. filed by the petitioner claiming compensation under M.V. Act, is posted to 11-04-2025, for service of notice to the said 1st respondent by way of paper publication and hence the 1st respondent may take notice that he has to attend the Court **at 10.30 A.M. on 11-04-2025** and if he fails to attend the court on the said day, he will be set-exparte and the case will be proceeded further in his absence.

Rajamahendravaram
Dt: 22-03-2025

C.RAMA KRISHNA
Advocate for the Petitioner

IN THE COURT OF THE II JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 5193 of 2023

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager(Law)&Authorized Officer, ...Plaintiff
And
Sri.S.Venkateswara, ...Defendant

To
Sri.S.Venkateswara Rao, S/o. Sundaramma.S, Aged about 66 years, Occ: Retd.Employee, R/o. H.No.1-15, Kanchara Line, Dowlaswa ram, Rajahmundry, A.P.-533200.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs. 2,57,239-68ps wards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 06-05-2025.

In case of your failure to attend before the Court on 06-05-2025 at 10-30 A.M.either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju & Associate
Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village, HYDERABAD-50.

IN THE COURT OF THE II JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 2684 of 2023

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager(Law)&Authorized Officer, ...Plaintiff
And
Sri. P.Bhaskara Rao, ...Defendant

To
Sri.P.Bhaskara Rao, S/o.Venkata Rao, Aged about 62 Years, Occ: Employee, R/o. Flat No.13, Swathi Apts, Kakinada, A.P-533005.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs. 1,67,629-54ps wards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 17-04-2025.

In case of your failure to attend before the Court on 17-04-2025 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju & Associate
Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village, HYDERABAD-50.

IN THE COURT OF THE II JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 5727 of 2023

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager(Law)&Authorized Officer, ...Plaintiff
And
Sri. Dulam Suryanarayana ,, ...Defendant

To
Sri. Dulam Suryanarayana S/o. Timaraju, Aged about 51 years, Occ: Business, R/o. H.No.72-2-14/26, Babanagar AVA Road, Near Gail Office Backside, Rajahmahendravaram, Andhra Pradesh-633101.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs. 3,88,988-79 ps to wards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 08-05-2025.

In case of your failure to attend before the Court on 08-05-2025 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju & Associate
Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village, HYDERABAD-50.

In the Court of the Judicial Magistrate, Yanam
S.T.C. 7/2025

Between:
Nandula Lakshman ***...Complainant***
AND
Valuri Prasad ***...Accused***

To:
Valluri Prasad, son of Joseph, Door No. 6-109, Meesala Chinnayya Peta, Beside Elementary School, Toorangi, Kakinada Rural.

The Complainant instituted a complaint against you pubishable under section 138 of Negotiable Instrument Act. Inspite of notices issued to you for your appearance, you have evading to receive the same and failed to appear before the Hon'ble Court.

Therefore, you hereby informed that the above case stands posted **to 02-04-2025 at 10.00 A.M** for your appearance before the Hon'ble Court. In default, the Hon'ble Court will suitable orders in your absence.

//By Order//
SALADI DURGA SRINIVAS
Advocate, Yanam
Cell: 9849655193

In the Court of the Judicial Magistrate, Yanam
S.T.C. 8/2025

Between:
Nandula Lakshman ***...Complainant***
AND
Valuri Vijaya Kumar ***...Accused***

To:
Valluri Vijaya Kumar, son of Prasad, Door No. 6-109, Meesala Chinnayya Peta, Beside Elementary School, Toorangi, Kakinada Rural.

The Complainant instituted a complaint against you pubishable under section 138 of Negotiable Instrument Act. Inspite of notices issued to you for your appearance, you have evading to receive the same and failed to appear before the Hon'ble Court.

Therefore, you hereby informed that the above case stands posted **to 02-04-2025 at 10.00 A.M** for your appearance before the Hon'ble Court. In default, the Hon'ble Court will suitable orders in your absence.

//By Order//
SALADI DURGA SRINIVAS
Advocate, Yanam
Cell: 9849655193